# కోడి కూసే జాము దాకా...

**అడల్ట్స్ ఓన్లీ!**

ఉదయభానుడి నులివెచ్చని కిరణాలు చెక్కిళ్లపై పెడుతున్న చక్కిలి గింతలకి నిద్రలేచింది రమణి. బద్ధకంగా ఒళ్లు విరుచుకుంది. నడిమంచంలో బాసింపట్టేసి కూర్చుని కిటికీలోంచి విరగబూసిన మందార పొదని చూస్తోంది. కిరణాల తాకిడికి మరింత ఎర్రబడిన మందార పూలు గాలికి కదులుతున్నాయి. ఇంద్రధనస్సులో తడిసి వచ్చినట్లున్న ఓ సీతాకోక చిలుక పూల తేనెను త్రాగేస్తోంది. అది ఒకప్పటి గొంగళి పురుగంటే.. జీవశాస్త్రంలో చదివిన మెటమార్ఫోసిస్.. స్కూలు, పాత స్నేహితులూ...

''రమా! ఇక లేవవే.. త్వరగా! ఈవేళ నిన్ను చూడడానికి పెళ్లివారొస్తున్నారు!'' పెరట్లోంచే కేకేసింది తల్లి.. సుందరమ్మ.

మరోసారి ఒళ్లు విరుచుకుని, పెరట్లోకి వెళ్లింది రమణి.

''అమ్మా! అసలు పెళ్లి చూపులంటే ఏమిటి? నాకతను నచ్చాలా? నేనతనికి నచ్చాలా?'' కొంటెగా అడిగింది సీరియస్ ప్రశ్నని.

''అతను ఊ అంటే చాలు! పెళ్లి జరిగినట్లే..''

''అంటే.. నాకు నచ్చటం గురించి ఎవరూ ఆలోచించరా? పెళ్లిచూపుల్లో జరిగేది మగవారి ఏకపక్ష నిర్ణయమేనా? ఓ అపరిచిత వ్యక్తిముందు తలవంచుక్కూర్చుని.. జీవితాన్ని పంచుకుంటాడన్న ఆశతో నిరీక్షించి.. యస్సంటే అతని భార్యనవుతానన్నమాట! ట్రాష్!'' మనసులో అనుకుంటూ–

''అమ్మా, కాఫీనో, కూల్‌డ్రింకో త్రాగే కొన్ని నిమిషాల్లోనే ఎదుట ఉన్న ఇరవయ్యేళ్ల అమ్మాయి హృదయాన్ని 'స్టడీ' చేసెయ్య గలిగినంతటి మేధావులా... ఈ పెళ్లికొడుకులు?!'' ఇప్పుడు సీరియస్‌గానే అడిగింది రమణి.

''చాల్లే నీ ఫెమినిస్టు ప్రశ్నలు! వాళ్లొచ్చే వేళవుతోంది, త్వరగా తెములు!'' అంది సుందరమ్మ, కూతుర్ని ముద్దుగా మందలించ వలసినపుడల్లా ఆవిడ 'ఫెమినిస్టు' అంటూంటుంది; అదో ఇంగ్లీషు తిట్టని ఆవిడ అభిప్రాయం కాబోలు!

పది గంటలకి పెళ్లి వారొచ్చారు.

కాఫీలందించి.. ఎదురుగా కుర్చీలో కూర్చుంది రమణి.

ఈ తతంగం జీవితంలో తొలిసారి.. అతనెలా ఉన్నాడో చూడాలన్న ఆసక్తి, ఆత్రుత తల్ని భయం, బిడియం అణచివేశాయి.

ఖాళీ కప్పు టీపాయ్ మీద పెడుతూ. ''నేనామెతో ఏకాంతంగానే మాట్లాడాలి!'' అన్నాడతను.

''ఏం మాట్లాడతాడో?'' ఉక్కిరిబిక్కిరైంది రమణి. పరీక్షకెళ్ళే కుర్రాడి భుజం తట్టినట్టు సుందరమ్మ భుజం తట్టి వెళ్లింది.

హాల్లో ఇద్దరే మిగిలారు.

''రమణిగారూ! నా పేరు వంశీకృష్ణ! మీరు నాకు నచ్చారు. నేను మీకు నచ్చానా? నిర్మొహమాటంగా చెప్పండి.''

ఆశ్చర్యపోయింది రమణి. 'ఎవరి విషయంలో ఎలా జరిగినా తన విషయంలో మాత్రం ఏకపక్ష నిర్ణయం కాబోదు' మెల్లగా తలూపింది.

''ఎత్తుపళ్లు, మెల్లకన్ను, బట్టతల.. అయినా నచ్చానా?'' చివాల్న తలెత్తింది.

కోటేరులాంటి ముక్కు, కొంటెకళ్లు, కోరమీసం, రింగుల జుత్తు, నవ్వుతూంటే క్రింది పెదవి ఎడమ సగంలో సన్నని వంపు..

''అంతా అబద్ధం!'' ఉక్రోషంగా అంది.

''మరి.... చూడకుండా తలూపటమేనా? చూశారుగా.. ఇప్పుడు చెప్పండి..''

''ముందు మీరా, అండీ మానండి'' లోలోపల మురిసిపోతూ అంది రమణి.

పదిరోజుల్లోనే ముహూర్తం నిశ్చయమైంది.

★★★

పెళ్లిపందిరి కోలాహలంగా వుంది. పురోహితుడితో సహా అందరూ ఎవరి గొడవల్లో వాళ్లున్నారు.

వంశీ చేయి ఆమె చేతిని తాకింది. తల త్రిప్పింది రమణి.



''రమా! ఆ ఎర్రటిణీ అమ్మాయి చూడు..మా బంధువులమ్మాయే! ఆమెని చేసుకుంటే లక్షకట్నం, స్కూటరూ..ఇంకా ఏవేవో యిస్తామన్నారు. అదే జరిగుంటే ఈ అజంతా సౌందర్యం నాకు దక్కేదా?!'' గర్వంగా అన్నాడు వంశీ.

ఆ అమ్మాయెలా వుంటుందో చూడాలనిపించలేదామెకి. అనవసరపు ఆ వివరాలు అప్రస్తుతంగానూ తోచలేదా క్షణంలో! తన అందానికతనిచ్చిన ప్రశంసతో రమ చెక్కిళ్లు గర్వంతో ఎరుపెక్కాయి.

కొందరమ్మాయిలకి పెళ్లి చూపులు రొటీన్‌గామారి, ఏ థ్రిల్‌నీ మిగల్చవు..ఆపై పెళ్లి, శోభనం, పిల్లలు..రిమోట్.కంట్రోల్లాంటి అనియంత్రిత యాంత్రిక జీవితం తన అదృష్టానికి పదే పదే మురిసిపోతూండగానే..తొలిరేయి తొందరపడింది..

తొలిరేయి!

దాంపత్య జీవితానికి నాంది పలికే మొదటిరాత్రి!

సిగ్గు తెరలు తొలగించి..నవ దంపతుల్ని శారీరకంగా ఒకటి చేస్తూ..మానసికంగా ఒక్కటయ్యేందుకు సోపానం వేసే శోభనం రాత్రి!

తామరాకుమీద జారుతున్న నీటిబొట్టులా నడుస్తూ...పాలగ్లాసుతో గదిలో అడుగుపెట్టింది రమ. గదిలో వంశీ లేడు. ముఖాన పరుచుకున్న సిగ్గును మందలించి తలెత్తింది.


అందంగా అలంకరించిన పందిరి మంచం..ప్రక్కనే టీపాయ్‌మీద ప్లేటులో స్వీట్స్..సువాసనలు వెదజల్లుతున్న అగరొత్తులు, మత్తెక్కించే వాతావరణం! అంతలో వెనుక చప్పుడై తల తిప్పింది రమణి.

తలుపు గడియవేస్తూ..వంశీ!

తలుపుల గడియ తీసి...గ్లాసందుకుని టీపాయ్ మీదుంచి, ఆత్రంగా ఆమెని చుట్టేశాడు. అతని పెదవులామె కనురెప్పల్ని ముద్దాడి..నాసికాగ్రాన్ని తాకి..చెక్కిళ్లపై తచ్చాడి..పెదవులపై స్థిరపడ్డాయి. అతని నిశ్వాసానికి ఆమె స్వర్ణవర్ణదేహం కందిపోతోంది.

మృదువుగా విడిపించుకుంటూ ''పాలు తీసుకోండి!'' అంది రమ

''మురిపాలు కలపందే?!''



ప్రశ్నార్థకంగా చూసింది.

''దేవిగారి అధరామృతం కలిస్తే పాలు అమృతమవుతుంది'' గ్లాసందుకుని ఆమె భుజాల చుట్టూ చేయి చుట్టి బలవంతంగా నోటి కందించాడు.

''ముందు మీరు తాగాలి..ట!''

''ఎవరు చెప్పారు..ట?''

''మా బామ్మ చెప్పింది!'' వినకుండా మళ్లీ అందించబోయాడు.

''ఊ!..ఎంగిలవుతాయి!'' పెదవులు బిగించేసింది.

''భార్యాభర్తల మధ్య..అందులోనూ తొలిరాత్రి ఎంగిలంటే పొంగే శృంగారంపై ఐస్ నీళ్లు చల్లినంత పాపం?''

కొంచెం త్రాగింది.

''ఇప్పుడీ పాలెంత తియ్యగా వుంటాయో!'' మిగిలిన పాలు గటగటా తాగేశాడు వంశీ. తనపెదవులకంటిన పాల తడిని ఆమె పెదవులపై అద్దుతూ ''అసలైన తొలిరేయి ఎలా వుండాలో తెలుసా?'' అడిగాడు.

అడ్డంగా తలూపింది రమణి.

''చెప్తావిను! పండు వెన్నెల్లో..స్వచ్ఛమైన ప్రకృతి ఒడిలో..లేలేత అరిటాకుల పడకపై అరవిచ్చిన మల్లెలు చల్లి..తమకంతో నూలుపోగు భారం కూడా ఓపలేనంతగా తేలికైన తనువులతో..ఒకర్నొకరు లతల్లా అల్లుకుపోయి..తామిద్దరే ప్రపంచంగా గడపగలిగిందే అసలు సిసలు తొలిరాత్రని ఉమర్ ఖయ్యాం అన్నాడట! ఆ అదృష్టం ఎందరికుంటుంది?'' నిట్టూర్పుగా అన్నాడు వంశీ.

నిజమే! నగర జీవితంలో సగం జీతం ఇంటి అద్దెకు పెట్టినా దొరికేది ఒక గదీ, కిచెనూ కొంపలే! ఆ ఒక్కగదీ పగలు డ్రాయింగ్ రూంగానూ, రాత్రి బెడ్‌రూంగానూ, అప్పుడప్పుడూ గెస్ట్ రూంగానూ రూపు మార్చుకుంటుంటుంది.

అతని మూడ్ మారిపోవటం గమనించింది రమణి!

''ఆశవేరు, అవకాశం వేరు. భావుకతకీ, వాస్తవికతకీ మధ్య ఉన్న అంతరాన్ని జీర్ణించుకోవటమే జీవితం'' మనసులో ఉన్న భావాన్నెలా చెప్పాలో తెలీని బిడియంతో దగ్గరగా జరిగిందామె.

వేగంగా తిరుగుతున్న ఫాన్ గాలికి ఆమె ముఖంపై నాట్యం చేస్తూన్న ముంగురుల్ని ముద్దాడుతూ దగ్గరయ్యాడు వంశీ.

**-డా.శాంతిశ్రీ**


# పూజలందుకునే గజరాజు

గజాననుడు మన ఆరాధ్య దైవం..పురాణ కాలం నుండి, నేటివరకూ గజాననుడు అయిన వినాయకుడికెంతటి ప్రాముఖ్యం వుందో; గజరాజు అయిన ఏనుగుకి కూడా అంతే ప్రాముఖ్యం వుంది మన దేశంలో...ఇంద్రుడి వాహనం 'ఐరావతం' ఏనుగు. గజేంద్రమోక్షంలో విష్ణువు కాపాడి మోక్షం ప్రసాదించబడింది ఏనుగు. రాజుల కాలంలో చక్రవర్తులు వూరేగినది పట్టపుటేనుగు. వారికి పట్టపురాణీ ఎంత గౌరవప్రదమైనదో, పట్టపుటేనుగూ అంతే. ప్రబంధాలలో యవ్వనభారంతో నడిచే కథానాయకను 'మందగమన, మద గజ గామినీ'' అని ప్రస్తుతించి ఏనుగు నడకకు ప్రత్యేకతను చేకూర్చారు పూర్వకవులు.

ఇక భారతీయ శిల్పకళలో 'ఏనుగు'కు వున్న సముచిత స్థానం మనకు తెలిసిందే..ఉత్తర, దక్షిణభారతదేశంలో, శిల్పాలూ, శిల్పకళ వున్న ప్రతి చోట 'గజరాజు' ప్రత్యక్షమవుతాడు. దాదాపు 3000 సంవత్సరాల నుండి ఏనుగు శిల్పులకు కేంద్ర బిందువయింది. ఇండజ్ వేలీ నాగరికతలో బయలుపడ్డ శిల్పాలలో కూడా ఏనుగు దర్శన మిచ్చిందంటే, ఆ గజరాజుకు మన పూర్వీకులిచ్చిన విలువేమిటో అర్థం అవుతుంది.

ఎల్లోరాలోని ప్రముఖ కైలాసనాథుని రాతి దేవాలయం-అష్టదిక్కులలో నిల్చుని వున్న అష్ట దిగ్గజాలపైనే మలచబడింది.

మహాబలిపురంలో-క్రీ.శ. 7వ శతాబ్దంలోని-గంగావతరణం శిల్పాలలో-మృగజాతికిముందు, నాయకుడిగా పెద్ద ఏనుగు మలచబడి వుంది-బుద్ధుని ప్రతిమని ఆరాధించడం ఆచరణలోకి వచ్చేవరకూ-'గజమే' ఆయన ప్రతిరూపంగా వుండేది. దానికో కారణం వుంది. గౌతమ బుద్ధుని తల్లి మాయాదేవికి, ఆమె గర్భవతిగా వున్నపుడు 'తెల్ల ఏనుగు' కలలో కొచ్చినదట. దేవతల శుభ సూచకంగా భావించి, ఆ తరువాత 'శ్వేతగజాన్ని' బుద్ధుని చిహ్నంగా ఆరాధించారు.



ఆ తరువాత-యుద్ధాలు జయించడానికి 'గజసమూహం' రాజులకు కేంద్ర బిందువయింది.

ప్రపంచ విజేత కావాలనుకున్న అలెగ్జాండర్ కూడా పురుషోత్తముని గజబలాన్ని చూసి భయపడ్డాడు.

ఆ కాలంలో-వివాహమయిన రాకుమారి తన తోపాటు తెచ్చే కట్నకానుకలలో-ఏనుగులు తప్పనిసరిగా వుండాలనేది సంప్రదాయం. అంతేగాదు-ఆ కాలంలో నిందితుడుని పాతిపెట్టి, అతని తలను ఏనుగులతో తొక్కించి శిక్షను అమలు చేసే ఆచారం కూడా వుండేది.

ఇక ఈనాటికీ-ఆనాటి రాజరికపు సంప్రదాయాలు, ఆచారాలు మనకు కొన్ని కనిపిస్తున్నాయి. దసరా వుత్సవాలు భారతదేశమంతా వైభవంగా జరుపుకున్నా-మైసూరు మహారాజావారి పాలెస్‌లో జరిగే-దసరా వేడుకలకో ప్రత్యేకత వుంది. కారణం-ఏనుగు.

మైసూరులో జరిగే దసరా వుత్సవాలలో ఊరేగించే రాజవంశపు ఏనుగును రాజలాంఛనాలతో స్వాగతం పలికి రకరకాల సుగంధ ద్రవ్యాలతో స్నానం చేయిస్తారు.

ఆ తరువాత, రకరకాల వెండి, ఇత్తడి ఆభరణాలతో అలంకరించి, ఒంటినిండా చిరుగంటలు దిగేస్తారు. ఖరీదైన పట్టుబట్టని వీపుపై కప్పుతారు. ఆ తరువాత మొహం తొండం, కాళ్లు, పాదాలూ, దంతాలపై రకరకాల రంగులతో, చిత్రాతి చిత్రంగాపక్షులూ, పువ్వులు, తీగలూ, చిత్రిస్తారు-మహారాజులా అలంకరించిన ఆ గజరాజును ఊరేగింపునకు గౌరవ మర్యాదలతో 'మావటీవారు' తీసుకొస్తారు. దేదీప్యమానంగా రంగురంగుల లక్షల బల్బులతో-ఇంద్రభవనంలా ప్రకాశించే-మైసూరు మహారాజావారి పాలెస్ ముందు జరిగే దసరా ఉత్సవాలను తిలకించడానికి-మన దేశీయులే కాక-విదేశీయులు గూడ వస్తున్నారు.

ఏనుగులను కొందరు వేటాడినా, మరికొందరు ఏనుగుల చేత వెట్టి చాకిరీ చేయిస్తున్నా, పురాణకాలం నుండి నేటివరకూ ఏనుగు ఘన చరిత్ర కలిగే వున్నది.

**-ఏ.వి. భరత్‌కుమార్**
(హైదరాబాద్)

''లైటు!'' అస్పష్టంగా గొణిగిందామె.

''ఉండనీ!''

''ఊహు!''

''దీపం వినా మైథున మప్రశస్తం'' అన్నారట ఆర్యులు. ''చీకట్లో శృంగారం జరిపితే గుడ్డి పిల్లలు పుడతారట!'' చెవిలో అన్నాడు.

''గుసగుసలాడితే చెవిటి పిల్లలు పుట్టరూ?!''

''అలాగని ఎవరూ చెప్పలేదనుకుంటా!'' ఆమె పయ్యెదలో ముఖం దాచుకున్నాడు.

''అబ్బ! లైటు తియ్యండీ! సిగ్గుతో చితికిపోతుంటేనూ!''

''హమ్మ! నేనింతదూరంలో ఉంటే..చితికిపోతున్నానని ఇంత అబద్ధమా?!''

గదిలో చీకటి పరుచుకుంది. ఇరు తనువుల యుగళ గానానికి గాజుల గలగలలు, ముద్దుల చప్పుళ్లు నేపథ్య సంగీతం అందిస్తున్నాయి. స్వర్గపుటంచుల్లో విహరించారు.

అలసట స్వేద సంద్రంలో నిద్రగా ఘనీభవించింది.

★★★

''పాపని త్వరగా నిద్రపుచ్చి రావోయ్!'' బెడ్‌రూం నించి వంశీ! రమణి ముందు ఆశ్చర్యపోయింది, ఆపై..తియ్యని తలపులు మదిలో మెదిలి గిలిగింతలు పెట్టాయి. ఓ గంట క్రితమే దివ్య మూడవ పుట్టిన రోజు ఫంక్షన్ ముగిసింది.

దివ్య ఆ యిద్దరి దాంపత్య ఫలం.

పాప పుట్టిన రోజే వంశీకి ప్రమోషన్ వచ్చింది.

అద్దె యింటి తిప్పలు తప్పి, విశాలమైన క్వార్టర్సులోకి

## A జోక్స్

### మాటలక్కర్లేదు

''నేనూ మా ఆయన మాట్లాడుకోవడం మానేసి రెండు సంవత్సరాలయింది'' చెప్పింది కమల.

''అయితే మీకు ఆరు నెలల పాప ఎలా వుందిప్పుడు?'' ప్రశ్నించింది విమల.

''దానికి మాట్లాడుకోవాలా ఏంటి?'' దీర్ఘం తీసింది కమల.

### మజా!

రంభ, రాంబాబు ఓ పార్టీకి వెళ్లారు. ఆ పార్టీలో ఆడ, మగ అంతా స్కాచ్ విస్కీ తాగారు. రంభ, రాంబాబు కూడా ఎలాంటి మొహమాటం లేకుండా తందూరి చికెన్, మటన్ కబాబ్‌లు సుష్టుగా తిని పీకల్దాకా తాగారు. తెల్లవారుజామున ఇద్దరూ ఎప్పుడు ఇంటికి వచ్చారో మర్నాడు ఉదయం వరకూ వాళ్లకే తెలీలేదు.

''పార్టీ భలే భలే మజాగా జరిగింది కదండీ...'' అడిగింది రంభ.

''అవును. స్కాచ్ విస్కీ ప్రభావం అనుకుంటా...నిన్ను బలవంతంగా వంటగదిలోకి లాక్కెళ్లి నీవు వద్దంటున్నా నీతో...'' చెప్పాడు రాంబాబు.

''వంటగదిలోకి కాదే..పెరట్లో కొబ్బరి చెట్టు పక్కన కదా?'' అడిగింది రంభ వెంటనే.

**-గుత్తుల శ్రీనివాసరావు** (దెంతికుర్రు)

నివాసం మారింది. అతనూ బిజీ అయ్యాడు. నిజానికతని ప్రమోషన్‌తోపాటు ఇల్లు విశాలమైంది గానీ..యిద్దరి మధ్య దూరం పెరగసాగింది.

పాప దగ్గర పడుకొని జోకొడుతోంది రమణి. బెడ్ రూం నించీ వినిపిస్తున్న ఈల పాట ఆగింది.

''రమా!'' అతని స్వరంలో రవ్వంత అసహనం!

''ఏమిటీవేళ శ్రీవారి ఆవేశం తుఫాన్ సృష్టించేలా వుందే?'' అంటూ భర్త పక్కన చేరింది రమణి.

ఆమెని బిగి కౌగిలిలో బంధించి, ''చెప్పు! ఈసారి బాబు కావాలా? పాప కావాలా?'' చిలిపిగా అన్నాడు వంశీ.

''ఇప్పుడంత అర్జంటేమిటటా?!'' అతని నాసికాగ్రాన్ని పిండుతున్నట్లు అభినయిస్తూ..దీర్ఘం తీసిందామె.

ఆమె వదనాన్ని పెదవులతో స్పృశిస్తూ ''పాపాయికి తోడు కావద్దా? అందుకు యుద్ధ ప్రాతిపదికలో యిప్పటి నుంచే కృషి చేయాలికదా!'' అతని చేతులు చురుగ్గా కదిలాయి. చీరకుచ్చిళ్లు స్థాన భ్రంశం చెందాయి. జంట రాత్రులు గడిపి చాలా రోజులైందేమో..తన్మయంతో ఒకరికొకరు అల్లుకుపోయారు.

హఠాత్తుగా పాప ఏడుపు వినిపించింది. మాతృహృదయం విడివడి గజిబిజిగా చీరె సర్దుకుని పాప దగ్గరకి పరిగెట్టింది. పావుగంట తరువాత గదిలో కొచ్చింది రమ.

వంశీ ఆమె రాకకు స్పందించలేదు.

''కోపమొచ్చిందా?'' అతన్ని, తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తూ అంది, రమ. అతను కళ్లు తెరవలేదు.

''పసిపిల్లలున్న ఇంట్లో ఇలాంటి అంతరాయాలు సహజం సార్!'' అతనిపై కాలు వేసి, వెనుకనుండీ హత్తుకుంది.

దూరం జరిగాడు వంశీ.

'రొటీన్‌గా మారుతున్న ఆధునిక జీవితంలో మనిషికి మిగిలిన రిలాక్సేషన్, ఆనందం, శృంగారం మాత్రమే! అది కూడా యాంత్రికమైతే?!' ఆలోచిస్తూ, అతని మూడ్ మార్చాలని మరింత దగ్గర జరిగి, ''కోపంలో శ్రీవారెంత ముద్దొస్తున్నారో!'' అంది.

''శృంగారం స్విచ్ వేస్తే లైట్ వెలిగినంత మెకానికల్ అంశం కాదు. మనసులో ఉత్సాహం, కోరిక ఉండాలి'' దుప్పటి తలమీదుగా ముసుగుపెట్టుకున్నాడు.

'ఈ మూడ్ ఆఫ్ మూడ్స్‌తో జీవితమంతా ఇంతే కాబోలు!' అనుకుంటూ ఆమె, అసహనంతో అతనూ నిద్రలోకి జారేసరికి కోడి కూసే వేళైంది.

★★★

వర్తమానం భవిష్యత్తుతో సంగమిస్తూ గతంలో కలిసిపోతోంది. కాలం కాని కాలంలో కోయిల కూసినట్లు..మండు వేసవిలో ముసురు పట్టింది. దివ్య అమ్మమ్మ దగ్గర ఉండటంతో వంశీ ఆఫీసుకి వెళ్లిం దగ్గర్నుంచీ రమణి ఒంటరిగా ఉండవలసి వస్తోంది.

సాయంత్రం ఆరుగంటలకి వర్షంలో తడుస్తూ ఇల్లు చేరాడు వంశీ. టవలం దించి, రెండు కప్పుల్లో వేడివేడి కాఫీతో వచ్చింది రమణి.

కాఫీ సిప్ చేస్తూ ''చలి వేస్తోంది కదూ!'' అన్నాడు.

''అవును, చంపేస్తోంది!'' అందామె నర్మగర్భితంగా.

అతనికీ 'ఆశ' గానే వుంది. అయినా, ఆమెని ఉడికించాలని..''పెళ్ళై ఆరేళ్లుదాటినా..యింకా నీకు..'' అర్థోక్తిలో ఆపాడతను.

''మీకు లేనట్లు..'' ఉక్రోష పడిందామె.

''అది ఒకప్పుడు..! ఇంకా నువ్వు అజంతా సుందరివనే అనుకుంటున్నావా? పక్కింటి సుశీల చూడు..నలుగురు పిల్లల్ని కన్నా ఎలా మిసమిసలాడుతోందో! ఎదురింటి చరిత..'' ఇరుగుపొరుగు స్త్రీల దేహ సౌందర్యాన్ని పేరుపేరునా అణువణువూ ప్రశంసిస్తున్నాడు.

ఆమెకి పెళ్లి పీటల నాటి సంఘటన గుర్తొచ్చింది.

''తనదికాని ప్రతి స్త్రీలోనూ అద్వితీయ సౌందర్యం చూడగలగటం మీ మగవాళ్ల ప్రత్యేకత కాబోలు! కామంతో మొదలయ్యే దాంపత్యం ప్రేమగా, ఉత్తమ స్నేహంగా రూపాంతరం చెందకపోతే ఆ దాంపత్యానికి అర్థం లేదు. శృంగారం ప్రేమని వెల్లడించే ఓ ప్రక్రియ మాత్రమే! శారీరక సౌందర్యారాధనతో మొదలైన బంధం మానసిక పరిధికి చేరి అనుబంధంగా మారటమే దాంపత్య జీవిత లక్ష్యం అని ఇప్పటికీ తెలుసుకోకపోగా..నన్ను వీధిలో అందరితో పోల్చి అవమానించారు'' ఆమె కళ్లల్లో పొంగిన గోదావరి గొంతు అడ్డు పడి కంఠం రుద్ధమైంది.

''రమా! ఏమిటిది? ఏదో ఉడికించాలని సరదాకంటే..'' బలవంతంగా అణుచుకుంటున్న నవ్వుని మరి ఆపుకోలేకపోయాడు.

''ఏ సరదాలైనా మీకు చెల్లుతాయి.మరీ ఇంత మోటు సరసమా? మీలా నేనూ అంటే మీరు కూడా 'సరదాగా అందిలే!' అని సరిపుచ్చుకుంటారా? ''

అతన్ని ఛెళ్లున చరిచినట్లున్నాయా మాటలు!ఎలా వుండే వంశీ ఎలా మారిపోయాడు?! ఆమెలో దిగులు.అతనిలోనూ సాగరమథనం స్థాయిలో ఆలోచనా మథనం జరుగుతోంది. ఇద్దరిమధ్యా మౌనం ఏకచ్ఛత్రాధిపత్యం చేస్తోంది.

★★★

మరునాడు ఆదివారం!

ఉదయం నుంచి వర్షం కురుస్తూనే వుంది. ఇద్దరి మధ్య ఘనీభవించిన మౌనాన్ని వాతావరణం అతనిలో సృష్టించిన వేడి కరిగించేసింది.

''మల్లెపూలు..మల్లెపూలు!'' వీధిలోంచి వినిపించిన కేకతో ''రమా! నాలుగు శేర్లు మల్లెలు కొనవోయ్?!'' అన్నాడు హుషారుగా. ఆమె కదల్లేదు!

అతనే పూలు పట్టుకొచ్చాడు.

''ఇప్పుడే వస్తా'' అంటూ తడుస్తూనే స్కూటర్ మీద వెళ్లి లేలేత అరిటాకుల కట్టతో తిరిగొచ్చాడు.

''రమా! పద! వంటపని త్వరగా ముగిద్దాం'' చెయ్యి పట్టి లాగుతూ ఆమెను బిగికౌగిలిలో బంధించాడు. అతిప్రయత్నంతో ప్రతిస్పందని అణచుకుంది రమణి. కానీ, అతన్ని నిరోధించలేదు.

వంశీ ఆమె మెడమీద పెదవులతో ప్రేమ భాష వ్రాస్తుంటే..ఆ చక్కిలి గింతలకు ఎంతసేపని బెట్టు చెయ్యగలదు?!

మనసారా నవ్వుతూ..ఆర్ద్రగా పెదవులందించింది.

''శోభనం నాడు కొంచెమే తీరిన కోరిక ఈరోజు పూర్తిగా తీర్చుకుందాం పద!'' అంటూ బెడ్‌రూంలోకి దారితీశాడతను. మార్బుల్ ఫ్లోర్ మీద ఈనె తీసిన అరిటాకులు పరిచి, మల్లెలు చల్లాడు.

''వంటిల్లా! పడకటిల్లా?'' అని ఓ క్షణం ఆలోచించి, 'ఈ చలిలో, వర్షంలో..పడకటిల్లే హాయి! హాయి' అనుకుంటూ బెడ్‌రూంలోకి అడుగుపెట్టింది రమణి.

''కోడికూసే జాము దాకా తోడురారా చెందురూడా!'' ఆత్రేయ పాట కమ్మగా వినిపిస్తోంది!

ఆవైపు తలతిప్పిన రమ కెవ్వుమంది! చిలిపిగా చూస్తూ..కన్ను గీటాడు వంశీ...టార్జాన్‌లా బర్త్ డే గెటప్‌లో!

మంచు వీడిన వారి ప్రేమలో చలికాచుకోవాలన్న తహతహతో మల్లెలు మత్తుగా విచ్చుకుంటున్నాయి! ★

